
AP 4PG 17- 7-  2026 FRIDAYqxp_Layout 1  17-07-2026  07:42 AM  Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం 17 జూలై 2026

# రాయలసీమకు లైఫ్‌లైన్ హంద్రీనీవా

- అదనపు జలాలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ
- ఈనెల 19న కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులు పరిశీలన
- ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి



అనంతపురం, జూలై 16 (అనంత ప్రభ)
కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు లైఫ్‌లైన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైందన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అన్ని జిల్లాల్లో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీలు అధ్యయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. వాస్తవానికి హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవాకు రూపకల్పన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండ వద్ద 40 టీఎంసీలకు శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత 1999లో ఆత్మకూరు వద్ద 5 టీఎంసీలకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. 2004 వరకు హంద్రీనీవా పనులు ముందుకు సాగలేదని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో 5 టీఎంసీల జీవో రద్దు చేసి 40 టీఎంసీల సామర్థ్యంతో పనులు శరవేగంగా చేపట్టారని తెలిపారు. దాని ఫలితంగానే 2012లో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయని అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగానే నికర జలాలు లేకుండా మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్నారని, కానీ అనుకున్న మేరకు నీళ్లు రాలేదన్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీళ్లు తరలిస్తుండడం వల్ల సీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవాను 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టి టెండర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఆలోగా ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో మళ్లీ చంద్రబాబు 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారన్నారు. తక్కువ సమయంలోనే 51 టీఎంసీలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితి అలా లేదని తెలిపారు. నిజంగా 3850 క్యూసెక్కులు వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని, మరి 242 రోజులు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పైగా హంద్రీనీవా ప్రధాన కాలువను కుదించి బ్రాంచ్ కెనాళ్లను పెంచడం గతంలో ఎక్కడా జరగలేదని తెలిపారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయినట్లు చెప్పారు. హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 19వ తేదీన హంద్రీనీవా పనులను కూడేరు మండలం చోళసముద్రం వద్ద పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో గ్రేటర్ రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిశీలన ఉంటుందన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకురావడం వల్లే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా శ్రేయస్సు గురించి ఆలోచించాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఆల్మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలను గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. హంద్రీనీవా నీళ్లు కుప్పంకు వెళ్లకపోతే అసలు ఈ ప్రాజెక్టు గురించే చంద్రబాబు ఆలోచన చేసేవారు కాదన్నారు. ఈనెల 19వ తేదీన చోళసముద్రం సమీపంలో హంద్రీనీవా కాలువను పరిశీలించి ఆ ప్రాంత రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు

## వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి అంటే మరిచిపోయారు.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 16 (అనంత ప్రభ)
గత వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క అనారోగ్య బాధితుడికి కూడా ఆర్థిక సాయం అందించకుండా సీఎమ్ ఆర్ ఎఫ్ అనే దాన్ని పూర్తిగా మరచిపోయారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు..నేడు ప్రజావేదిక నందు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను బాధితులకు స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు అందజేశారు..నేడు 23 మంది అనారోగ్య బాధితులకు 15,26,220 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజలకు అండగా ఉండాలానే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఎన్నో ఇబ్బందులు పడి ఆస్పత్రుల్లో వ్యాదులకు చికిత్స చేయించుకుని ఆర్థికంగా చితికిపోయిన బాడుతులకు కొండంత అండగా నిలవడం కోసం ముఖ్యమంత్రి సహాయనిదిని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అందిస్తున్నారని, మరి ముఖ్యంగా మన కళ్యాణదుర్గం ప్రాంతం నుంచి పంపే ఏ ఒక్క దరకాస్తూ కూడా వెనక్కి పంపకుండా వాటిని పరిశీలించి చెక్కులు అందిస్తున్నారని, గత వైసీపీ ప్రభుత్వంలో వాటిని పూర్తిగా విస్మరించి ప్రజలు పూర్తిగా మరచిపోయేలా చేశారని, నేడు ఏ ఒక్క బాధితుడికి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారు పనిచేస్తున్నారని వారికి మనం ఎల్లప్పుడూ ఋణపడి ఉండాలని తెలిపారు..పడిపాటి నారాయణప్ప రూ. 1,50,603. కర్లకుంట రామాంజనేయులు రూ. 1,43,795. పీ నరసింహమూర్తి రూ. 1,39,578. గోళ్ళ జాలప్ప రూ. 1,28,656. బీ తులసి బాయి రూ. 1,25,066. సుగాలి చంద్రా నాయక్ రూ. 79,397.బీ రాము రూ. 71,435. మాల గోవిందప్ప డెత్ జ/రా తిమ్మక్క రూ. 63,734. వడ్డే సాయి తేజ రూ. 61,334. పీట్ల అశోక్ రూ. 35,514. ఎమ్ తరుణ్ కుమార్ రూ. 50,064. కుమ్మరి వైష్ణవి రూ. 25,000. తాటి తిప్పమ్మ రూ. 73,122. కురుబ తిమ్మప్ప డెత్ జ/రా కురుబ హనుమక్క రూ. 70,786. జీ నీలక్షిత రూ. 37,195. ఎస్ వరలక్ష్మమ్మ 35,000. వాలిపిరెడ్డి గారి బాస్కర్ రెడ్డి డెత్ జ/రా వీ వరలక్ష్మి రూ. 46,649. బోయ జమునమ్మ రూ. 20,000. ముసలక్క గారి సువర్ణమ్మ రూ. 41,112. ఉప్పర అక్కులప్ప రూ. 61,850. గొల్ల వరలక్ష్మి రూ. 30,786. బేబీ అఫ్ దొనక్క గారి గంగమ్మ జ/రా గోవిందప్ప రూ. 15,000. చాపిరి అక్కమ్మ రూ. 20,524 వీరందరికి చెక్కులు అందించడం జరిగింది.

## అమరావతిలో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను మంత్రులతో కలిసి పరిశీలించిన అనంతపురం ఎమ్మెల్యే



అనంతపురం, జూలై 16 (అనంత ప్రభ)
అనంతపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న నూతన ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను మంత్రులు, అధికారులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు నేడు పరిశీలించారు. మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ గారు, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారితో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు సందర్శించారు. నూతనంగా నిర్మిస్తున్న నివాస సముదాయంలోని ఫ్లాట్లు, నిర్మాణ నాణ్యత, ఆధునిక వసతులు, భద్రతా ప్రమాణాలు, పార్కింగ్, ఇతర మౌలిక సదుపా-యాలను పరిశీలించిన నాయకులు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులకు అత్యుత్తమ వసతి కల్పించాలనే లక్ష్యంతో అమరావతిలోని రాయపూడి ప్రాంతంలో 12 అంతస్తుల చొప్పున 12 భారీ టవర్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. మొత్తం 288 విశాలమైన ఫ్లాట్లు సిద్ధమవగా, ఒక్కో ఫ్లాట్ సుమారు 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించబడింది. నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా, త్వరలోనే ప్రజాప్రతినిధులకు కేటాయించే తుది ప్రక్రియను సీఆర్‌డీఏ చేపట్టనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు ప్రజాప్రతినిధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ అత్యాధునిక ఎమ్మెల్యే క్వార్టర్స్ మరో నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తెలిపారు. త్వరలోనే ఈ క్వార్టర్స్ ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి రావడం ద్వారా రాజధాని పరిపాలనా వ్యవస్థ మరింత సమ-ర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పేర్కొన్నారు..


## సీఎం చంద్రబాబు సభకు ముమ్మర ఏర్పాట్లు -- స్థల పరిశీలనలో గుడిసె ఆది కృష్ణమ్మ

ఆలూరు, జూలై 16 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేరవేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 25న ఆస్పరి మండలంలో ప్రారంభించనున్న ప్రతిష్ఠాత్మక "సంజీవని" కార్యక్రమానికి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, కర్నూలు ఆర్డీవోతో పాటు వివిధ శాఖల అధికారులు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలు కూర్చునే ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన "సంజీవని" కార్యక్రమం ఆరోగ్య రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి, సాంకేతికతకు సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి విచ్చేయడం ప్రజలకు గర్వకారణమని, ఈ సభను జిల్లాలోనే అత్యంత విజయవంతమైన ప్రజాసభగా నిలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి భారీ ఎత్తున సభకు తరలించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే వేదికగా ఈ సభ నిలుస్తుందని అన్నారు. కర్నూలు ఆర్డీవోతో పాటు సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. స్థల పరిశీలన



కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈసారి హెడ్డింగ్ పూర్తిగా మార్చాను. మరో పేపర్‌లో కూడా హైలెట్‌గా కనిపించేలా, గ్యాప్‌లు లేకుండా, పత్రికా శైలిలో సిద్ధం చేశాను

## కామ్రేడ్ కే.సుధాకర్ కు ఘన నివాళి



అనంత, జులై 16 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా మిస్సమ్మ కాలనీ కామ్రేడ్ కే.సుధాకర్ రాజు గత మూడు సంవత్సరముల నుండి అనారోగ్య కారణాల రిత్య పెరాల్సిస్ తో బాధపడుతు ఈరోజు ఆకస్మిక మరణం చెందడం జరిగింది.గత 50 సంవత్సర ము నుండి మిస్సమ్మ కాలనీ కొట్టాలు వేసుకుని కూలి పని చేసుకుని పేద ప్రజలు జీవిస్తున్నారు. ఖాళీ చేయించుటకై నారాయ-ణరెడ్డి, ఎర్రి స్వామిరెడ్డి, గుర్నాథ్ రెడ్డిలు, ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఆ కాలనీ నిలబెట్టుటకై ప్రజల పక్షాన నిలబడి భూకబ్జాదారులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు చేసి కాలనీ కోసం పాటుపడినాడు కాలనీ మౌలిక వసతులు కోసం పాటుబడినాడు కోర్టులో కేసులు నడుపుతూ ముందుకు సాగారు. నీ పోరాటం మీ ఆశయం ఎన్నటికీ వృధా కాదు నీ ఆశయాలను కొనసాగిసా-మని కాలనీ ప్రజలు ప్రతినిబుని జోహార్ కామ్రేడ్ సుధాకర్ రాజు, అమర్ హాయ్ సుధాకర్, కామ్రేడ్ సుధాకర్ రాజు దేహాన్ని స్వగ్రామమైన నూతిమడుగు ప్రాంతంలో కొత్తూరు గ్రామంలోఅంతక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్, రెడ్డి,ఏఐ కెఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ,
పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు, వీరనారప్ప,జిల్లా ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్,
అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా కమిటీ చంద్రప్ప కలిసి నివాళు లర్పించడం జరిగింది

## వర్షం కోసం యాడికిలో 72 గంటల నిర్విరామ భజనలు



యాడికి, జులై 16 (అనంత ప్రభ)
వర్షాలు కురిసి పంటలు సుభిక్షంగా పండాలని కోరుతూ యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు 72 గంటల పాటు నిర్విరామ భజనలు, కీర్తనలు నిర్వహించారు.గురువారం నుండి ప్రారంభమైన ఈ భజన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరంగా భజనలు, కీర్తనలు, వర్ష సూక్త పారాయణాలు జరగనున్నాయి. వరుణ దేవుని అనుగ్రహంతో మండలంలో మంచి వర్షాలు పడి, పొలాలు పచ్చగా ఉండాలని, రైతుల కష్టం ఫలించాలని ఈ భజనలు నిర్వహిస్తున్నామని భక్తులు తెలిపారు. విత్తనాలు వేసి 20 రోజులు దాటినా వర్షాలు లేక పంటలు బెట్టను ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్వామివారిని ప్రార్థించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.వర్షాలు కురిపించాలని వేడుకుంటూ భక్తులు చేసిన ప్రార్థనలకు స్వామివారు తప్పకుండా అనుగ్రహిస్తారని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు

## డెంగ్యూపై విద్యార్థులకు అవగాహన



యాడికి, జులై 16 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముస్కిన్ హుల్ హక్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు కేజీబీవి మైనార్టీ స్కూల్‌లో విద్యార్థులకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ జ్వరం వ్యాప్తి, లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం ద్వారా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమల ఉత్పత్తిని నివారించవచ్చని తెలిపారు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లోని ల్యాబ్‌ను పరిశీలించిన అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ అబూబకర్‌కు అన్ని రికార్డులను నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ నబీ రసూల్, ఎంపీహెచ్ఏ (ఫిమేల్) రమాదేవి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్కూల్ ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు

## కబడ్డీ, కోకో, పోటీలలో అండర్ 14, బాలికల విభాగంలో విజయ దుందుభి మోగించిన శ్రీ సాయి చైతన్య స్కూల్ మరియు అకాడమీ విద్యార్థినిలు,



తాడిపత్రి, జూలై 16 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ, కోకో, పోటీలలో అండర్ 14, బాలికల విభాగంలో మండల స్థాయిలో విజయ దుందుభి మోగించిన శ్రీ సాయి చైతన్య స్కూల్ మరియు అకాడమీ విద్యార్థినిలు, వీరిని ప్రశంసించిన తాడిపత్రి శాసనసభ్యులు శ్రీ జేసీ అస్మిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మీనరసింహ పాల్గొనడం జరిగింది.

## దుర్గమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి లక్ష రూపాయలు అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 16 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో శ్రీ దుర్గమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని గ్రామస్థులు కోరగా తన స్వంత నిధులు 2 లక్షల రూపాయలు అందిస్తానని అందులో భాగంగా నేడు ప్రాజావేదికలో లక్ష రూపాయలను గ్రామస్థులకు అందజేయగా మరో లక్ష పనులు ప్రారంభం అయ్యాక ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నేడు ఆత్మకూరు లో ప్రభుత్వ ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమం

- ఉదయం 9 గంటలకు కేజీబీవీ పాఠశాల ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథులుగా హాజరవుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, జులై 16 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం లోని శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి భూమి పూజ మరియు కస్తూరిబాయి బాలికల పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. అలాగే ప్రభుత్వ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మండల తెదేపా నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,బిఎల్ఎలు, కుటుంబ సాధికార సారథులు, మహిళా నాయకులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అలాగే ఎంపీడీవో ఆఫీస్ వద్ద ప్రజలు ద్వారా గ్రీవెన్స్ అర్జీలు అందుకో బడతాయని కావున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాల్సిందిగా మండల కన్వీనర్
బోయ గంతి శ్రీనివాసులు తెలిపారు

## పంచాయతీ సెక్రెటరీ, ప్రత్యేక అధికారి సమన్వయ లోపం, గ్రామ ప్రజలకు త్రాగునీటి కష్టాలు



కూడేరు, జూలై 16 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో గతవారం పది రోజులుగా తాగునీరు కోసం మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ లో త్రాగునీటి మోటర్ మరమ్మతు పనులను చేయడానికి కూడా ప్రత్యేక అధికారి ప్రతిఫలాన్ని ఆశించడం, అందుకు పంచాయతీ సెక్రటరీ ససేమిరాచెప్పడం,లాంటి సమస్యలు పలు అనుమానాలకు తావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది.కాగా త్రాగునీటి సమస్యకు ప్రధాన కారణం పంచాయతీ సెక్రటరీ, ప్రత్యేక అధికారి సమన్వయ లోపం వల్లే ప్రజలకు సజావుగా త్రాగునీటిని సరఫరా చేయలేకపోతున్నారని స్థానికులు వాపోయారు. పంచాయతీ సెక్రటరీ, ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం వల్లే గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు,కాగా గతంలో కూడా పైపులైన్ పగిలి పోయి సరియైన సమయంలో మరమ్మత్తుకు నోచుకోకపోవడం, పంచాయతీ మోటార్లకు విద్యుత్ లైన్ సరిగా లేక పోవడం, మోటర్లు కాలిపోవడం, వాటి మరమ్మత్తులకు నోచుకోకపోవడం లాంటి వరుస సమస్యలతో గ్రామంలో పంచాయతీ అధికారిని తాగునీటి సమస్యలు సృష్టిస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా వరుస సమస్యలతో అల్లాడుతున్న ప్రజలు త్రాగునీటి సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కాక గత నాలుగు రోజులు క్రితం మహిళలు సచివాలయానికి వెళ్లి పంచాయతీ సెక్రటరీ గట్టిగా నిలదీసినట్లు కూడా తెలుస్తుంది.అయితే మీ సమస్యలు, సమన్వయ లోపం ఎలా ఉన్నా గ్రామ ప్రజలకు సజావుగా త్రాగునీటిని సరఫరా చేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పేద మహిళల కష్టార్జిత పొదుపు సొమ్ము మాయమైందని ఆవేదన.. న్యాయం చేయాలంటూ నిందితుడిని నిలదీసిన స్వయం సహాయక సంఘం సభ్యులు



మంత్రాలయం, జూలై 16 (అనంత ప్రభ)
పెద్దకడబూరు మండలం చిన్నతుంబలం గ్రామంలో అహల్య పొదుపు లక్ష్మి స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళలు తమ కష్టార్జిత పొదుపు సొమ్ము దుర్వినియోగమైందని ఆరోపిస్తూ గురువారం ఆందోళనకు దిగారు. గ్రూప్ లీడర్ కె. దేవేంద్రమ్మ ఆధ్వర్యంలో సంబంధిత వ్యక్తి తెలుగు వీరేష్‌ను నిలదీసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళల కథనం ప్రకారం, సంఘానికి చెందిన పది మంది సభ్యులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నుంచి రూ.8 లక్షల రుణం పొందగా, 9, 10, 11వ ఈఎంఐల కింద సభ్యుల నుంచి వసూలు చేసిన సుమారు రూ.1.05 లక్షలను బ్యాంకులో జమ చేస్తానని తీసుకున్నప్పటికీ, అందులో కేవలం రూ.55 వేల మాత్రమే జమ చేసి మిగిలిన మొత్తాన్ని జమ చేయలేదని ఆరోపించారు. గతంలో జరిగిన ఫోన్‌పే లావాదేవీని ప్రస్తుత ఈఎంఐలకు సర్దుబాటు చేసినట్లు చూపిస్తూ అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘం ఖాతాను నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తిగత మొబైల్ నంబర్‌కు అనుసంధానం చేసి యూపీఐ లావాదేవీల ద్వారా నిధులు మళ్లించినట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో స్వతంత్ర విచారణతో పాటు సమగ్ర ఆడిట్ నిర్వహించాలని, దుర్వినియోగమైన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేసి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని బాధిత మహిళలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

## శ్రీ. మందకృష్ణ మాదిగ కాలనీ బోర్డు ఏర్పాటు చేయాలి. ఏ. పి. యమ్. ఆర్. పి. ఎస్. అధ్యక్షులు. బి. సి. ఆర్. దాస్



అనంతపురం, జూలై 16 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో సర్వే నంబర్ 41/1లో కొత్త లేఔట్ ప్రకారం ఎస్సీ వర్గీకరణ పోరులో చనిపోయిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల భార్యలకు పట్టాలిచ్చినందుకు మరియు మండల సర్వేయర్ గారైన రత్నాకర్ గారు గౌ"శ్రీ జిల్లా కలెక్టర్ గారు ,గౌ" శ్రీమతి పరిటాల సునీతమ్మ గారి ఆదేశాలతో ఆర్డిఓ గారు ,ఎమ్మార్వో గారు వెంటనే 41/1లో సర్వే చేసి ఇవ్వలన్నందున సర్వేయర్ రత్నాకర్ గారు సచివాలయ సర్వేయర్ మదన్ గారు మూడు రోజులు సర్వే చేసి కొలతలు వేయించి మార్కింగ్ ఇచ్చి మరియు ఒక బ్లాక్ లో ప్లాట్స్ కూడా వేయించి మాకు ఇచ్చారు .

తర్వాత మేము గౌ" శ్రీ మందకృష్ణ మాదిగ కాలనీ అని పేరు పెట్టి పెద్ద బోర్డు కూడా ఏర్పాటు చేశాము 4.6.2026న బోర్డులు రెండు (పెద్దవి ఒచిన్నవి ) ధ్వంసం చేసి మాయం చేశారు .అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారికి మేము ఫిర్యాదు చేసాము .వెంటనే రూరల్ సీఐ విచారణ చేసి ఎమ్మార్వో ఆఫీస్ లో కురుగుంట వీఆర్వో ధ్వంసం చేసి మాయం చేసినట్లు తేలింది. మూడు రోజులలో బోర్డులు యథాతథంగా ఏర్పాటు చేసామన్నారు .కానీ ఇంతవరకు బోర్డులు ఏర్పాటు కానందున ఈరోజు 16.6.2026న రూరల్ తహసిల్దార్ గారికి బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞపన పత్రం అందజేశాము .

మరి ఒక విన్నపము 41/1 సర్వేలో ఉన్న ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు కొత్త లేఅవుట్ ప్రకారం మిగిలిన ప్లాట్స్ సర్వే చేసి మాకు ప్లాట్స్ అందజేయాలని మరియు ఆర్.డి .టి వారు కూడా మొదటి విడతగా నూరు ఇల్లు నిర్మిస్తామని రెండు బోర్లు కూడా 14-6-2026న కలిసి విన్నవించాము .ఆయన మీ ప్రాసెస్ అయితే ఎమ్మార్వో తో లెటర్ పంపించండి మేము తప్పకుండా ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు .

కావున తమరు వెంటనే సర్వే చేసి మా ఫ్లాట్స్ మాకు అప్పగించే ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం .డిప్యూటీ ఎమ్మార్వో ను కలిసిన వారిలో బి. సి. ఆర్.దాస్, సీ.ఎం.నర్సింహులు, జేసీ శేఖర్ ,దొడ్డప్ప, సప్లయర్ శివ ,వీడియో శివ, రాజు ,కుమార్ ,శాంతి ,పద్మావతి, సుమ పాల్గొన్నారు
ఉద్యమనమస్సులతో ఎమ్మార్పీఎస్ దాస్ పత్రిక సమావేశం లో తెలిపారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో రైతులకు సజావుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



ఆత్మకూరు, జులై 16 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం నందు రైతుల విద్యుత్ సమస్యలను గమనించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విద్యుత్ అధికారులతో మాట్లాడి వారికి అవసరమైన విద్యుత్ సౌకర్యం అందించడానికి ఎమ్మెల్యే సునీతమ్మ సూచన మేరకు మండల కన్వీనర్ శ్రీనివాసులు విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయించి విద్యుత్ సౌకర్యాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, వాల్మీకి సాధికార కందల ఓబులపతి, బి ఎల్ ఏ వడ్డే సరళక్క , గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏకాంతం, రామదాసు , అక్కలప్ప, బొమ్మయ్య, మదిగుబ్బ నాగరాజు, యూనిట్ ఇన్చార్జి శివయ్య, ఎస్సీ ఓబులేసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

## ఆర్ ఎస్ కే నందు వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం



కూడేరు, జులై 16 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు గురువారం రోజున మండల వ్యవసాయ అధికారి శుభకర్ మండల ఆర్ఎస్కే సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఇందులో భాగంగా ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా సాగు చేస్తున్న పంటలన్నింటికీ భీమా చేయించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.
అలాగే ఏ ఏ పంటకు ఎంత ప్రీమియం చెల్లించాలో వివరించారు.
ప్రస్తుతము జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లోనూ వాతావరణ బీమా మీద అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.
అదేవిధంగా రైతు సేవా కేంద్రాలలో విత్తనాల లభ్యత, ఏ ఏ ఎరువులు నిల్వ ఉన్నాయి, రైతుల నుంచి వారికి కావాల్సిన ఎరువుల కోసం ఇండెంట్ పెట్టాలని తెలియజేశారు.
ఏ రైతు సేవ కేంద్రంలోనూ ఎరువులు లేకుండా ఉండరాదని ఆదేశించారు

## సూర్య దినపత్రిక సూరిబాబు కి ఆరోగ్యం మెరుగుపడాలిని ఆకాంక్షించిన తెదేపా వీరాంజనేయులు



కూడేరు, జూలై 16 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రానికి చెందిన శ్రీ వివేకానంద ప్రైవేట్ స్కూల్ అరెస్పాండెంట్, సూర్య దినపత్రిక సూరి బాబు అనారోగ్య పరిస్థితుల వల్ల బాధపడుతున్న సూరిబాబుకి త్వరగా ఆరోగ్యం మెరుగుపడాలని చోళసముద్రం గ్రామానికి చెందిన వీరాంజనేయులు గురువారం రోజున కూడేరు మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సంగమేశ్వర స్వామికి నూట ఒక్క ( 101 ) కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అందుకు సహకరించిన మిత్రులకు అలాగే రమ, రాజేశ్వరి, అలివేలు, గీత, రమణ కు తెదేపా నాయకులు వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు

## అడిగిన వెంటనే బోరు వేయించిన ఎమ్మెల్యే గారిని సన్మానించిన గుండిగానిపల్లి గ్రామస్థులు



కళ్యాణదుర్గం, జూలై 16 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం లో బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామంలో అతిపురాతనమైన శివాలయానికి నీటి సౌకర్యం లేదని గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేని గారి దృష్టికి తీసుకురావడంతో అడిగిన వెంటనే అదే రోజునే బోరు వేయించగా సమృద్ధిగా నీళ్లు పడ్డాయి..నేడు ప్రజావేదికలో గ్రామస్థులు అందరూ కలసి వచ్చి ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే మోటారు వేయించి పూర్తి స్థాయిలో నీటిని శివాలయానికి అందిస్తామని తెలిపారు.







# తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.


%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

# బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి



ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

# పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉ ఒడేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %సీూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్త్రవుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిడా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిడా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిడా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిడాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిడా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిడా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిడా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




## హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఌంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్ని కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com